TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 82 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శుక్రవారం.17.10.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# 50 శాతంతోనే ఎన్నికలకు వెళ్లండి



న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన హైకోర్టు స్టేను ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం డిస్మిస్ చేసింది. ఈ అంశం ప్రస్తుతం తెలంగాణ హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించేందుకు నిరాకరించింది. అయితే తమ ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని, మెరిట్స్ ప్రకారమే ముందుకెళ్లాలని హైకోర్టుకు సూచించింది. ఒక వేళ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలంటే పాత రిజర్వేషన్ల ఆధారంగా వెళ్లొచ్చని స్పష్టత ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 9ని తీసుకువచ్చింది. అయితే.. ఈ జీవోను మాధవ రెడ్డి, మరొకరు రాష్ట్ర హైకోర్టులో సవాల్ చేశారు. ఈ పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం జీవోపై ఈనెల 9న స్టే విధించింది.

దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 13న సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను గురువారం జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ, ప్రతివాదుల తరపున సీనియర్ న్యాయవాది గోపాల్ శంకర్ నారాయణ్, కె.వివేక్ రెడ్డి, మయూర్ రెడ్డి వాదనలు వినిపించారు. తొలుత సింఘ్వీ వాదనలు వినిపిస్తూ%ౌ% రిజర్వేషన్లు నిర్ణయించుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. తెలంగాణ బీసీ బిల్లుకు రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం ఇవ్వలేదని కోర్టుకు నివేదించారు.

అయితే అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలిపాయని చెప్పారు. శాస్త్రీయంగా కుల సర్వే నిర్వహించి, డేటా బేస్ ఆధారంగా రిజర్వేషన్లు నిర్ణయించుకోవచ్చని ఇందిరా సాహ్నీ కేసులో తొమ్మిది మంది జడ్జీల రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసిందని చెప్పారు. 'దేశంలో ఎక్కడా లేని విధంగా పకడ్బందీ సర్వే నిర్వహించాం. గవర్నర్ బిల్లు పెండింగ్‌లో పెట్టడం వల్ల ఈ పరిస్థితి వచ్చింది. ఏకాభిప్రాయంతో ఆమోదించిన బిల్లును పెండింగ్‌లో పెట్టారు. బిల్లును ఛాలెంజ్ చేయకుండా బిల్లు ద్వారా విడుదల చేసిన జీవోను సవాల్ చేశారు. రిజర్వేషన్లను పెంచుకునే సౌలభ్యం ఉంది. సుప్రీంకోర్టు విధించిన ట్రిపుల్ టెస్ట్ కండిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసింది' అని నివేదించారు.

శాస్త్రీయంగా చేపట్టాం..

దేశంలోనే తొలిసారి శాస్త్రీయంగా బీసీల లెక్కలు తీసీ, తద్వారా రిజర్లేషన్ల పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్లిందని సింఘ్వీ వాదించారు. 'డెడికేట్ కమిషన్ ద్వారా సర్వే జరిపి వెంపరికల్ డేటా సేకరించింది. కమిషన్ సిఫారసు ప్రకారం.. రిజర్వేషన్లు నిర్ణయించాం. బీసీ జనాభా డేటా ఆధారంగానే బీసీల రిజర్వేషన్లు పెంచాము. ఇంటింటికి తిరిగి సామాజిక ఆర్థిక కుల సర్వే నిర్వహించాం. సమగ్రంగా, సాంకేతికంగా సర్వే జరిపాం. అన్ని వర్గాలతో విస్తత సంప్రదింపులు జరిపాం. ఇండియాలో ఎక్కడా లేని విధంగా ఈ సర్వే నిర్వహించాం. దీనిపై స్టే ఎలా విధిస్తారు? హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల్లో ఎలాంటి సహేతుక కారణాలు వెల్లడించలేదు. వెంపరికల్ డేటా ద్వారా ట్రిపుల్ టెస్ట్ నిర్వహించి రిజర్వేషన్లు పెంచుకోవచ్చని గౌలి కెసులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది' అని గుర్తు చేశారు. అయితే అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులు గవర్నర్, రాష్ట్రపతి దగ్గర పెండింగ్‌లో ఉన్నాయన్నారు.

మార్చిలో ఈ బిల్లులను గవర్నర్‌కు పంపామని, గవర్నర్ ఈ బిల్లులను రాష్ట్రపతికి పంపి ఊరుకున్నారని తెలిపారు. అయితే రాష్ట్రపతి, గవర్నర్ల నుంచి నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. 119 మంది ఎమ్మెల్యేలు కలిసి ఏకగ్రీవంగా చేసిన నిర్ణయాన్ని పెండింగ్‌లో పెడితే ఎలా అని సింఘ్వీ ప్రశ్నించారు. మధ్యలో ధర్మాసనం జోక్యం చేసుకొని%ౌ% రిజర్వేషన్ల జీవో ఇచ్చే ముందు బిల్లుకు నోటిఫికేషన్ ఇచ్చారా? అని ప్రభుత్వాన్ని అడిగింది. ఇందుకు సింఘ్వీ బదులిస్తూ%ౌ% గవర్నర్ బిల్లులను ఆమోదించనప్పుడు గవాయి కేసులో గైడ్ లైన్స్ ఫాలో అయి జీవో 9ని జారీ చేసినట్టు చెప్పారు. ఈ విషయంలో శాస్త్రీయంగానే ముందుకెళ్లినట్టు తెలిపారు. మరోసారి స్పందించిన ధర్మాసనం%ౌ% రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ జీవో 9ని ఇచ్చారని, అదే రోజు ఎలక్షన్ నోటిఫికేషన్ హడావుడిగా ఇవ్వడానికి కారణమేంటని ప్రశ్నించింది. చట్ట సభలో అన్ని రాజకీయ పార్టీల ఆమోదం తర్వాతే.. ప్రజా ఆమోదంతో ఈ నిర్ణయం తీసుకున్నామని, ఈ చట్టాన్ని ఎవరు సవాల్ చేయలేరని ప్రభుత్వం తెలిపింది.

చట్టాన్ని కాదు 67 శాతం రిజర్వేషన్లను సవాల్ చేస్తున్నాం: ప్రతివాది అడ్వొకేట్ నారాయణ్

ఈ వాదనలపై ప్రతివాది తరపున గోపాల్ శంకర్ నారాయణ్ అభ్యంతరం తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సర్వే, క్యాబినెట్ నిర్ణయాలను తప్పుబట్టడం లేదని, కేవలం రాజ్యాంగంలోని నిబంధనలకు వ్యతిరేకంగా ఓబీసీ రిజర్వేషన్లు పెంచడాన్ని సవాల్ చేస్తున్నట్టు చెప్పారు. 'ఎన్నికల్ని సవాల్ చేయడం లేదు. పెంచిన బీసీ రిజర్వేషన్లను కలుపుకొని 67 శాతానికి పెరుగుతున్న రిజర్వేషన్లను సవాల్ చేస్తున్నాం.' అని నారాయణ్ చెప్పారు. మధ్యలో కోర్టు జోక్యం చేసుకొని%ౌ% రిజర్వేషన్లు 50 మించకూడదంటే ఎస్సీ, ఎస్టీలకు తగ్గించాల్సి వస్తుంది కదా? అని ప్రశ్నించారు. అవునని ప్రతివాది అడ్వొకేట్లు బదులిచ్చారు. రాజ్యాంగంలోని పలు ఆర్టికల్స్ ప్రకారం రిజర్వేషన్లు 50 శాతం మించ కూడదని అనేక సందర్భాల్లో సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. షెడ్యూల్డ్ ఏరియా, గిరిజన ప్రాంతాల్లో మాత్రమే 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచకూడదనే స్పష్టమైన తీర్పు ఉందన్నారు.

తెలంగాణలో అలాంటి షెడ్యూల్ ఏరియాలు లేవని కోర్టుకు నివేదించారు. కృష్ణమూర్తి కేసులో సుప్రీంకోర్టు ఇదే తీర్పు వెలువరించిందని గుర్తు చేశారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లోనూ ప్రజా ప్రభుత్వాలు రిజర్వేషన్ల పెంపుపై చేసిన నిర్ణయాలను సుప్రీంకోర్టు తిరస్కరించిందన్నారు. 50 శాతానికి మించకుండా ఎన్నికలకు వెళ్లాలని సుప్రీంకోర్టు సూచించిం దన్నారు. ట్రిపుల్ టెస్ట్ లో కూడా 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఉండవు అని వాదనలు వినిపించారు.

# రాష్టానికి చేరుకోనున్న 12 మంది గల్ఫ్ కార్మికులు



హైదరాబాద్ అమృత్ తెలంగాణ: జోర్డాన్‌లో చిక్కుకున్న 12 మంది గల్ఫ్ కార్మికులు వారం రోజుల్లో రాష్ట్రానికి రానున్నారు. అధికారంలో లేకపోయినా మాజీ మంత్రి హరీశ్ రావు ఇచ్చిన మాటను నిలుపుకున్నారు. ఆ కార్మికులకు బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ బాసటగా నిలిచారు. కేసీఆర్ ఆదేశాలతో అక్కడ చిక్కుకున్న వారిని స్వదేశానికి రప్పించేందుకు హరీశ్ రావు అన్ని ప్రయత్నాలు చేశారు. బీఆర్ఎస్ రాజ్యసభ ఫ్లోర్ లీడర్, ఎంపీ సురేష్ రెడ్డి సమన్వయంతో సంబంధిత కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి కార్మికులను పంపించేందుకు ఒప్పించారు. కంపెనీకి చెల్లించాల్సిన మెత్తాన్ని స్వయంగా భరిస్తూ, విమాన టికెట్లు సైతం ఏర్పాటు చేశారు. విషయం తెలియడంతో సంతోషం వ్యక్తం చేస్తున్న జోర్డాన్ లో ఉన్న తెలంగాణ గల్ఫ్ కార్మికులు. తమ వారు తిరిగి స్వదేశానికి వస్తుండటంతో వారి కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తున్నది.

గల్ఫ్ కార్మికుల సమస్యను రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజరు సహా మీడియా దృష్టికి హరీశ్ రావు తీసుకువెళ్లారు. జోర్డాన్‌లోని కంపెనీకి పెనాల్టీ చెల్లించేందుకు హరీశ్ రావు అంగీకరించారు. దీంతో వారి రాకకు మార్గం సుగమమయింది. మరో వారంలో నిజామాబాద్, నిర్మల్, కామారెడ్డి, జగిత్యాల, సిద్ధిపేటలకు చిందిన 12 మంది గల్ఫ్ కార్మికులు తెలంగాణ గడ్డపై అడుగుపెట్టబోతున్నారు. సుదీర్ఘ కాలపు ఎదురుచూపుల తర్వాత వారి కుటుంబాలను కలుసుకోబోతున్నారు.


గల్ఫ్ కార్మికులను మోసం చేసిన కాంగ్రెస్

రాష్ట్రంలో అన్ని వర్గాలను మోసం చేసినట్టుగానే గల్ఫ్ కార్మికులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. కేసీఆర్ పాలనలో వలసలు వాపస్ అయితే రేవంత్ పాలనలో మళ్లీ వలసలు మొదలయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభయహస్తం మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల సంక్షేమ బోర్డు అతీగతీ లేదన్నారు. కనీసం టోల్ ఫ్రీ నెంబర్ కూడా ఏర్పాటు చేయలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా వారి సంక్షేమంపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. చిక్కుకున్న కార్మికులు తిరిగి రాష్ట్రానికి వస్తుండటం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

# నిమ్స్‌లో "వరల్డ్ అనస్థీషియా డే" వేడుకలు

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: నిమ్స్‌లో "వరల్డ్ అనస్థీషియా డే" వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. అనస్థీషియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం. శ్రీలత గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలను నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప, డీన్ ప్రొఫెసర్ లిజా రాజశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు రోగి నొప్పుల నివారణలో అనస్థీషియాలజీ నిపుణుల అందిస్తున్న సేవలను వారు గుర్తుచేశారు. వివిధ అంశాలపై డాక్టర్ బ్రయాన్ జె. మారస్కల్చి, డాక్టర్ శ్రావణి దుర్భాకుల, డాక్టర్ సాయిరామ్ అట్లూరి, డాక్టర్ అక్షయ్ కుమార్ కర్, ప్రొఫెసర్ ఎం.శ్రీలతలు ప్రసంగించారు. ప్రాక్టికల్ సెషన్‌లో ఆరోగ్య సిబ్బందికి బేసిక్ ఎయిర్ వే మేనేజ్ మెంట్ స్కిల్స్‌పై శిక్షణ ఇచ్చారు. క్విజ్‌తో పాటు వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ వైద్యులు, అధ్యాపకులు, వైద్య విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆత్మగౌరవం, సంస్కృతికి ఏపీ నిలయం



కర్నూలు:అమృత్ తెలంగాణ: ఆత్మగౌరవం, సంస్కృతికి నిలయంగా ఆంధ్రప్రదేశ్ ఉందని ప్రధాని మోడీ అన్నారు. కర్నూలు శివారులోని నన్నూరు వద్ద 'సూపర్ జీఎస్టీ– సూపర్ సేవింగ్స్' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగసభకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేశ్ తదితరులు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల నిర్మించిన, నిర్మించబోతున్న రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్రమోడీ వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.

"సైన్స్, ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఉంది. ఏపీలో అనంత అవకాశా లతో పాటు యువతకు అపార శక్తి ఉంది. చంద్రబాబు, పవన్ కల్యాణ్ రూపంలో ఏపీకి శక్తిమంతమైన నాయకత్వం ఉంది. ఏపీకి కేంద్ర ప్రభుత్వం పూర్తి మద్దతు ఉంది. 16 నెలలుగా రాష్ట్రంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. డబుల్ ఇంజిన్ సర్కారు ఆధ్వర్యంలో రాష్ట్రం అపూర్వ ప్రగతి సాధిస్తోంది. దిల్లీ, అమరావతి వేగంగా అభివృద్ధి పథంలో సాగుతున్నాయి. 2047 నాటికి మన దేశం.. వికసిత్ భారత్‌గా మారుతుంది. 21వ శతాబ్దం.. 140 కోట్ల భారతీయుల శతాబ్దం" అని ప్రధాని మోడీ అన్నారు.

ఆత్మనిర్భర్ భారత్ సాధనకు ఆంధ్రప్రదేశ్ కీలకం

"ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుంది. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. ఏ దేశమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత కీలకం. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో దేశం ఇంధన సామర్థ్యం పెరుగుతుంది. గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా సబ్ సీ గేట్‌వేగా ఏపీ మారుతుంది. ఈ ప్రాజెక్టు విశాఖను ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుంది. దీని ద్వారా భారత్‌తో పాటు యావత్ ప్రపంచానికి సేవలు అందుతాయి. భారత్ అభివృద్ధికి ఏపీ అభివృద్ధి చాలా అవసరం.

అలాగే ఏపీ అభివృద్ధికి.. రాయలసీమ అభివృద్ధి అంతే అవసరం. ఈ ప్రాజెక్టులు రాయలసీమలోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి. రాయలసీమ ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరిపిస్తాయి. ప్రాజెక్టులతో పారిశ్రామిక అభివృద్ధి మరింత వేగవంతమవుతుంది. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లతో ఉపాధి అవకాశాలు పెరిగాయి. భారత్‌ను 21వ శతాబ్దపు తయారీ కేంద్రంగా ప్రపంచం చూస్తోంది. ఆత్మనిర్భర్ భారత్ సాధన కు ఆంధ్రప్రదేశ్ కీలకంగా మారనుంది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ సామర్థ్యాన్ని విస్మరించాయి. దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఏపీకి ఉంది. ఎన్‌డీఏ హయాంలో ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రం మారుతోంది" అని ప్రధాని అన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో 170 మంది మావోయిస్టుల లొంగుబాటు



న్యూఢిల్లీ: అమృత్ తెలంగాణ: ఛత్తీస్‌గఢ్‌లో 170మంది మావోయిస్టులతో పాటు అగ్రనేత ఆశన్న కూడా లొంగిపోయినట్టు కేంద్ర హాం మంత్రి అమిత్ షా సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా ప్రకటించారు. ఛత్తీస్‌గఢ్‌లోని రెండు ప్రాంతాల్లో మావోయి స్టుల ప్రభావం తగ్గిపోయినట్టు తెలిపారు. బుధవారం ఛత్తీస్‌గఢ్‌లో 27 మంది, మహారాష్ట్రలో 61మంది మావోయిస్టులు లొంగిపోయారని చెప్పారు. రెండ్రోజుల్లో మొత్తంగా 258మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిశారని తెలిపారు. వీరంతా హింసా మార్గం వీడి రాజ్యాంగంపై విశ్వాసం చూపటాన్ని స్వాగతిస్తున్నట్టు చెప్పారు. ఆయుధాలతో పోరాడేవారికి భద్రతాదళాలే తగిన సమాధానం చెబుతాయన్నారు. జనజీవన స్రవంతిలో కలవాలని తుపాకీతో పోరాటం చేస్తున్న వారికి మరోసారి పిలుపునిస్తున్నట్టు చెప్పారు. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి మావోయిస్టుల్ని తుదముట్టించటానికి కేంద్రం కట్టుబడి ఉన్నట్టు అమిత్ షా తేల్చి చెప్పారు.

లొంగిపోయిన అగ్రనేత

ములుగు జిల్లా పోలోనిపల్లికి చెందిన ఆశన్న ఐటీఐ, పాలిటెక్నిక్ చదివారు. 1991లో పీపుల్స్‌వార్ పార్టీలో చేరిన ఆయన, 1999లో పీపుల్స్‌వార్ యాక్షన్ టీం సారథిగా పగ్గాలు చేపట్టారు. అదే ఏడాది హైదరాబాద్‌లో ఐపీఎస్ అధికారి ఉమేశ్ చంద్రను పట్టపగలే నడిరోడ్డుపై హత్య చేసిన ఆపరేషన్‌కు ఆయనే నేతృత్వం వహించినట్టు ప్రచారంలో ఉంది. 2000లో ఉమ్మడి ఏపీ హోంమంత్రి ఎ.మాధవరెడ్డి ప్రయాణిస్తున్న కారును మందుపాతర తో పేల్చేసి చంపేయడం, 2003లో అలిపిరిలో అప్పటి సీఎం చంద్రబాబు కాన్వారును క్లెమోర్‌మైన్‌తో పేల్చి ఆయనపై హత్యాయత్నానికి పాల్పడిన దుశ్చర్యలతో ఆశన్న పేరు విస్తృతంగా ప్రచారమైంది.

# క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్. రాజశ్రీ షా





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : గత రెండు రోజులుగా ఆదిలాబాద్ అర్బన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్ వన్ మరియు మావల మండలం మావల ఉన్నత పాఠశాల మరియు ఆదిలాబాద్ రూరల్ మండలం ఎంపీపీ ఎస్ యాపలగూడ పాఠశాలలో జరుగుతున్నటువంటి ఆధార్ కరెక్షన్, బయోమెట్రిక్ అప్డేట్ మరియు బర్త్ సర్టిఫికెట్ రెసిడెన్సి సర్టిఫికెట్స్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పాలనాధికారి తెలియజేశారు. ఈ క్యాంపు లలో అన్ని సర్టిఫికెట్స్ అన్ని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఒకే దగ్గర తీసుకునే విధంగా ఏర్పాటు చేశామని ,దీనివల్ల మన జిల్లా విద్యార్థులు అపార్ ఐడిని అందరూ కలిగి ఉండడానికి సహకరిస్తుందని, దీని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ మూడు మండలాల పరిధిలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ పిల్లల ఆధార్ కార్డులలో అపారు జనరేషన్ కు ఏమైనా ఇబ్బందులు ఉంటే తప్పనిసరిగా ఏమైనా కరెక్షన్స్ ఉంటే ఈ కేంద్రాలలో చేయించుకోవాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ సి వి ఎన్ రాజు ఈ డిస్టిక్ మేనేజర్ రవి గారు సెక్టోరల్ అధికారులు రఘు రమణ, తిరుపతి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీలాదేవి మరియు మండల విద్యాధికారులు సోమయ్య మరియు రమేష్ రెడ్డి గారు పాల్గొన్నారు.

## జిల్లాలో బెస్ట్ అవైలబల్ స్కీం లో SC, ST విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తున్న పాఠశాలలను స్థానిక సంస్థల అదనపు పాలనాదికారిగారు ఆకస్మికంగా తనిఖీ

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లాలో బెస్ట్ అవైలబల్ స్కీం లో SC, ST విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తున్న పాఠశాలలను స్థానిక సంస్థల అదనపు పాలనాదికారిగారు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది ఆదిలాబాద్ లో ఉన్న సి. రాంరెడ్డి, కృష్ణవేణి, ప్రగతి పాఠశాల్లో చదువుతున్న SC, ST విద్యార్థులతో మాట్లాడడం జరిగింది, విద్యార్థుల హాజరు, వారికి అందిస్తున్న సౌకర్యాలాగురించి అడిగితెలుసుకోవడం జరిగింది. వారి వెంట జిల్లా SC అభివృద్ధి అధికారి సునీత, ASWO నారాయణరెడ్డి, పాఠశాల యాజమాన్యం ఆడినాథ్, వెదవ్యాస్, పెంటన్న గారు ఉన్నారు.



# జోర్డాన్ దేశంలో కుప్టీ గ్రామానికి చెందిన వ్యక్తి మృతి

**బతుకుదెరువుకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి......**
**బాధిత కుటుంబానికి అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి**
**స్వదేశానికి తీసుకురావడానికి ఏర్పాట్లు.....**



జోర్డాన్ లోని కంపెనీ మేనేజర్ తో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి,



కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచిస్తున్న మాజీ ఎమ్మెల్యే



సిరిపెల్లి హెచ్ లో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా కుబీర్ అక్టోబర్ 16 అమృత్ తెలంగాణ కుబీర్ మండలంలోని సిరిపెల్లి, (హెచ్,) గ్రామంలో ఇందూరు సత్యనారాయణ, వడ్ల ధర్మపురి, నిఘ్వ లో రఘురాం పటేల్ సోదరుడు శ్రీరామ్ పటేల్, కుప్టి గ్రామానికి చెందిన బోయిడి రాజు, ఎర్రన్న, బతుకుదెరువు కోసం జోర్డాన్ వెళ్లి ప్రమాదానికి గురై మరణించడంతో, జోర్డాన్ లో నీ కంపెనీ మేనేజర్ తో మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి మాట్లాడి శనివారం పార్థీవ దేహాన్ని స్వదేశానికి వెంటనే పంపాలని సూచించడం జరిగింది హైదరాబాద్ ఎన్నారై బృందా సభ్యులతో మాట్లాడి అంబులెన్స్ ఏర్పాటు చేయడం జరిగింది కుప్టీ గ్రామానికి అంబులెన్స్ ద్వారా గ్రామానికి చేర్చడం జరుగుతుందని తెలిపారు, . ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ కళ్యాణ్,,మండల నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు శంకర్ చవాన్, కుబీర్ మాజీ సర్పంచ్ విజయకుమార్, మాలేగాం మాజీ సర్పంచ్ మైపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ డి రాములు, దత్తు, మల్లారెడ్డి, రామ్ రెడ్డి, సాహెబ్ రావు , మాజీ సర్పంచ్ దత్తు రామ్ పటిల్, ఆనంద్, భోజరం,ఆనంద్, దేవేందర్, మరియు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయన్న, మాజీ ఎంపిటిసిలు సుభాష్ గోపాల్, గ్రామస్తులు పాల్గొన్నారు

# బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తెలిపారు.



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించు వివిధ రుణాలపై వివిధ శాఖల అధికారులతో కలిసి బ్యాంకర్లు ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. కొద్ది రోజులుగా బ్యాంకుల్లో పెండింగ్ లో ఉన్న ఉపసంహరించుకొని నిధుల వివరాలను గుర్తించి, వారి సంబంధీకులకు, బ్యాంకు నియమాలు పాటిస్తూ, ఆ నగదును అందించాలని అన్నారు. వెనుకబడిన తరగతుల ప్రజలకు, మహిళా స్వయం సహాయక సంఘాలకు, రైతులకు, వీధి వ్యాపారస్తులకు, విద్యార్థులకు అందించు రుణాల మంజూరులో ఆలస్యం చేయకూడదన్నారు. వివిధ రకాల రుణాలకు అర్హులైన దరఖాస్తుదారులకు సంబంధిత రుణాలను అందజేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల బ్యాంకు సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని వారు. విస్తృత అవగాహన ద్వారానే సైబర్ నేరాలను నియంత్రించవచ్చునని తెలిపారు. ఇప్పటివరకు ప్రజలకు బ్యాంకుల ద్వారా అందజేసిన రుణాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బ్యాంకులకు వచ్చే ప్రజలందరికీ మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, ఆర్బీఐ ఏజీఎం యశ్వంత్, ఎస్బిఐ ఆర్ఎం రామచంద్ర రావు, జిల్లా అధికారులు, బ్యాంకర్లు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావ్ పాటిల్,





బాధిత కుటుంబాల ను పరామర్శిస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా లోకేశ్వరం అక్టోబర్ 16 అమృత్ తెలంగాణ లోకేశ్వరం, మండలంలోని గోడిసేరా గ్రామంలో నడిపి భోజన్న, తండ్రి బాసర మండలం ఓని గ్రామంలో జాధవ రవి పటేల్,జాదవ్ రాజు, నాన్నమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావు పాటిల్‌లి బాధిత కుటుంబాలను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచించారు ఆయన వెంట తదితరులు పాల్గొన్నారు

# క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా కేసుల పరిష్కార శాతాన్ని పెంచాలి: ఎస్పీ



రాజన్న సిరిసిల్ల : అమృత్ తెలంగాణ: మొదటగా పోలీస్ స్టేషన్ల వారిగా పెండింగ్ కేసుల వివరాలు,నమోదు అయిన కేసులలో నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులు, స్టేషన్ల పరిధిలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై ఎస్పీ మహేష్ బి గితే అధికారులతో సమీక్షా జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా కేసుల పరిష్కార శాతాన్ని మరింతగా పెంచి నిందుతులకు శిక్షలు పడే విధంగా కృషి చేయాలన్నారు.ప్రతి రోజు పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు సిబ్బంది పట్టణాలు, గ్రామాలు సందర్శిస్తూ ప్రజలతో తస్సబంధాలు కొనసాగిస్తూ గ్రామాల్లో ఏ చిన్న సంఘటన జరిగిన త్వరగా ఉన్నతాధికారులకు చేరేలా ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని,ప్రజల భద్రత,నేరాల నియంత్రణలో ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.

మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,మైనర్ డ్రైవింగ్ చేస్తూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈసమావేశంలో వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్., సి.ఐ లు వీరప్రసాద్,శ్రీనివాస్,వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి,ఎస్.ఐ కు,ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపు పేదలకు వరం

**పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్,.....**



జీఎస్టీ తగ్గింపు పేదలకు వరం ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా బైంసా అక్టోబర్ 16 అమృత్ తెలంగాణ బైంసా లోని తన నివాసంలో మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు నిర్ణయం పేదలకు వరంగా మారిందని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, అన్నారు. స్థానిక ఎస్ ఎస్ ఫ్యాక్టరీలో జీఎస్టీ జిల్లా కన్వీనర్, బీజేపీ జిల్లా ప్రధాన ప్రధాన కార్యదర్శి యాతలం చిన్నారెడ్డితో కలిసి జీఎస్టీ తగ్గింపు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 18 శాతం నుండి 5 శాతం జి. ఎస్. టి. తగ్గింపు తో వ్యవసాయం, విద్య,వైద్యం తో పాటు అనేక రంగాలకు ప్రయోజనం చేకూరిందన్నారు.పేదల ఇండ్లలో దీపావళి పండుగ వెలుగులు నింపేందుకు ప్రధాని నరేంద్ర మోదీ జి. ఎస్ టి. తగ్గింపు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ జిల్లా కో కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, బీజేపీ పట్టణ, గ్రామీణ అధ్యక్షులు రావుల రాము, సీరం సుష్మారెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస్, వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి..

ధర్మసాగర్ : అమృత్ తెలంగాణ: మహిళలు అన్ని రంగాలలో రాణించి, అభివృద్ధిలోనికి రావాలని డిపిఎం దయాకర్ అన్నారు. గురువారం మండలంలోనిక్యాతంపల్లి గ్రామంలో శ్రీరామాంజనేయ వివో సి జి జి సెంట్రల్ ఫర్ గుడ్ గవర్నమెంట్, ఎస్ ఇ ఆర్ పి సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావ్రిటీ సంబంధించి 14 మంది టీంగా రావడం జరిగింది. ఆశిష్,రామ్ టీం లీడర్ గా గ్రామ సంఘం పనితీరు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యుల తో సభ్యుల యొక్క లోన్ ట్రాన్సాక్షన్స్ లోన్ వినియోగాలు గురించి తెలుసుకోని,ఎంటర్ప్రైజెస్ యాక్టివిటీస్, లేబులింగ్ బ్రాండింగ్ పరిశీలించారు. మీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న పారిశ్రామికులుగా ఎదగాలని,క్యాతంపల్లి గ్రామం నుండి 15మంది సభ్యులకు ఎస్ ఇ ఆర్ పి ఆధ్వర్యంలో టైలరింగ్ శిక్షణ 30 రోజులు ఇవ్వగా తదుపరి శిక్షణ పొందిన వారికి టైలరింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిసిసి, టి జి బి బ్యాంక్ ను సంప్రదించడం జరిగింది. హనుమకొండ డి ఆర్ డి ఏ, డిఆర్డిఓ, ఐబి, డిపిఎం దయాకర్, ఏపీఎం దేవానంద్, సీసీ లు దానయ్య,సంపదయ్య, సి జి జి టీమ్ రాము,ఆశిష్,మీనాక్షి,హరిత్,శ్రీజ, సాహిత్య,దేవిజా,అమృత,భవాని శంకర్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల వ్యతిరేకి బీజేపీ



పాలకుర్తి : అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కాకుండా బిజెపి అడ్డుకుంటూ బీసీల వ్యతిరేక పార్టీగా బిజెపి పని చేస్తుందని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా విమర్శించారు. గురువారం పాలకుర్తిలో ఆ పార్టీ జిల్లా జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో రమేష్ రాజా పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్రంలో కుల గణన నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలుపకపోవడం పట్ల బిజెపి బీసీలకు ద్రోహం చేస్తుందని ఆరోపించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసి బీసీ సామాజిక వర్గాలకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లులను ఆమోదించకపోవడం వల్ల బీసీలకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. 42 శాతం పై హైకోర్టు స్టే విధించిన రాష్ట్రంలో 42% బీసీల రిజర్వేషన్ అమలుకై బీసీ సంఘాలు ఉద్యమాలు చేసేందుకు సిద్ధపడుతున్నాయని, బీసీల ఉద్యమానికి సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు. బీసీల రిజర్వేషన్ పై పాల్గవర్గ పార్టీలకు చిత్తశుద్ధి లేదని తీవ్రంగా విమర్శించారు.

## మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.



మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ అక్టోబర్ 16 అమృత్ తెలంగాణ దిలావర్పూర్, మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంబించారు. రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కనీస మద్దతు ధర క్వింటాల్ కు 2400/- ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు మెడిసెమ్మ రాజు, తాజా మాజీ జడ్పీటీసీ తక్కల రమణ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, వీరేష్, మండల అధ్యక్షులు నర్సారెడ్డి, నాయకులు మల్లేష్ తో పాటు మండల నాయకులు కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.



నిర్మల్ మార్క్ పేడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న బిజెఎల్పి నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి,

నిర్మల్ జిల్లా అక్టోబర్ 16 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ప్రారంబించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.2400/- ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, తక్కల రమణ రెడ్డి, సత్యం చంద్రకాంత్, విలాస్, ఒడిసెల అర్జున్,సాగర్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్ సుంకరి సాయి, నాయకులు సాధం అరవింద్, జుట్టు దినేష్, గిల్లి విజయ్, సాత్విక్, నరేష్ , ప్రసాద్, మార్కెట్ కమిటీ సభ్యులు, రైతులు, పట్టణ, మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ్ అఫిషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.....



భూమి పూజ చేసిన దృశ్యం

నిర్మల్ జిల్లా అక్టోబర్ 16 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రంలో రూ. 5 లక్షల కేంద్ర ప్రభుత్వ నిధులతో గౌడ్ అఫిషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ భవన నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మెడిసేమ్మె రాజు, తక్కల రమణ రెడ్డి, సత్యం చంద్రకాంత్, కరిపే విలాస్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్ సుంకరి సాయి, నాయకులు సాధం అరవింద్, భూపతి రెడ్డి, ఒడిసెల అర్జున్, జుట్టు దినేష్, లింగ గౌడ్, నరేష్, ప్రసాద్, సాత్విక్ తో పాటు పట్టణ మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు, గౌడ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్లు కొనుగోలు కోసం రైస్ మిల్లర్లతో సమీక్ష



జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

జగిత్యాల అమృత్ తెలంగాణ అక్టోబర్ 16 జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, గురువారం జిల్లా సమీకృత కార్యాలయంలో వానాకాలం, యాసంగి 2024-2025 సిఎంఆర్ చెల్లింపులు, వానాకాలం 2025-26 వరిధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా, వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

## వశిష్ఠ యోగ సంఘటన్ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి,



యోగ సంఘటన్ భవన్ కు శంకుస్థాపన

నిర్మల్ జిల్లా అక్టోబర్ 16 అమృత్ తెలంగాణ నిర్మల్ పట్టణంలోని దివ్యనగర్ లో రూ. 5 లక్షల కేంద్ర ప్రభుత్వ నిధులతో వశిష్ఠ యోగ సంఘటన్ భవన నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మెడిసేమ్మె రాజు, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, తో పాటు పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో వేడి పెంచుతున్న బీఆర్ఎస్!





మెట్ పల్లి అమృత్ తెలంగాణ అక్టోబర్ 16: కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో 3వ రోజు కోరుట్ల బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్ లిస్టులను చెక్ చేస్తూ ప్రజలను కలుసుకుంటున్నారు. "కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీత గోపీనాథ్ ని ఘన విజయంతో గెలిపించండి" అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఇదే సమయంలో స్థానికులు గడిచిన రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ నాయకుల వల్ల ఎదురైన ఇబ్బందులను ఎమ్మెల్యే. సంజయ్ కు వివరించారు. ప్రజల మద్దతుతో బీఆర్ఎస్ జెండా మరోసారి ఎగరబోతుందని స్పష్టంగా తెలుస్తుందని అన్నారు.

## కోరుట్లలో బీసీ సంఘాల సమావేశం

### 18న తెలంగాణ బంద్ ను విజయవంతానికి పిలుపు



కోరుట్ల అమృత్ తెలంగాణ అక్టోబర్ 16 జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం గాంధీ రోడ్డులోని ఎస్ఎస్కె (ఖత్రి) భవన్లో బీసీ సంఘ నాయకుల సమావేశం జరిగింది. బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ ఈ నెల 18 శనివారం తెలంగాణ రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీసీలకు దక్కాల్సిన వాటా, రిజర్వేషన్లు అందజేయాలని, పట్టణ, గ్రామీణ ప్రజలు, విద్యార్థులు, యువజన, సంక్షేమ సంఘాల సభ్యులు బంద్లో పాల్గొని రిజర్వేషన్ల కోసం వెయ్యాలని ఆయన కోరారు. వ్యాపార, విద్యా సంస్థలు, బస్సులు, బ్యాంకులు స్వచ్ఛందంగా బంద్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. బీసీలు బలమైన రాజకీయ శక్తిగా ఎదగాలని,సంఘటితంగాఉండి బంద్విజయవంతంచేయాలని గోపికృష్ణ అన్నారు.

## స్టేట్ క్రికెట్ లెవల్ కు ఎంపికైన విజయ సాయి విద్యార్థులు.



మెట్ పల్లి అమృత్ తెలంగాణ అక్టోబర్ 16: మెట్టుపల్లి శ్రీ విజయ సాయి సెంట్రల్ హై స్కూల్లోని నలుగురు విద్యార్థులు క్రికెట్ స్టేట్ లెవెల్లో ఎంపికయ్యారు వారు బాలికల క్రికెట్లో వర్ణిక దామరాజ్ పల్లి .నితీష దామరాజ్ పెల్లి .మనుశ్రీ వేంపేట. బాలుర క్రికెట్ నుండి అకిరానందన్ మెట్పల్లి స్టేట్ లెవల్ క్రికెట్ కి ఎంపికైన సందర్భంగా వారిని శ్రీ విజయ సాయి సెంట్రల్ హై స్కూల్ తరపున కరస్పాండెంట్ పుల్ల ప్రదీప్ గౌడ్ అభినందించారు. కరస్పాండెంట్ పుల్ల ప్రదీప్ గౌడ్ మాట్లాడుతూ మా విద్యార్థిని విద్యార్థులు స్టేట్ లెవెల్ క్రికెట్ లో ఎంపికైనందుకు వారిని అభినందిస్తున్నామని క్రికెట్లో మరింత ఉన్నత శిఖరాల కు ఎదగాలని కోరుకుంటున్నామని వారి కృషి కి పాటుపడిన పీఈటి టీచర్లను కూడా అభినందిస్తున్నామని అన్నారు.

## నర్సాపూర్ జిడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక..

### హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు....



చెస్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు




జోనల్ స్థాయికి ఎంపికైన విద్యార్థులతో పాఠశాల ఉపాధ్యాయులు

నిర్మల్ జిల్లా అక్టోబర్ 16 అమృత తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆల్ ఫోర్స్ హైస్కూల్లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి చెస్ మరియు టేబుల్ టెన్నిస్ పోటీలలో పాల్గొని నర్సాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం మధుప్రియ, అండర్ 17 చెస్, నందీశ్వర్ అండర్ 14 టేబుల్ టెన్నిస్, జి మహేందర్, అండర్ 14 చెస్, ఈ ముగ్గురు జోనల్ స్థాయికి ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు రవీంద్ర కుమార్, తెలిపారు. నర్సాపూర్ జి ఉన్నత పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం, వారికి అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. మునుముందు విద్యార్థులు జోనల్ స్థాయిలో కూడా ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతో పాటు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దర్శనం దేవేందర్, పాల్గొన్నారు.




జోనల్ స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ప్రధాన ఉపాధ్యాయులు

## మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి.

నిర్మల్ జిల్లా సొన్ అక్టోబర్ 16 అమృత్ తెలంగాణ సోన్ మండల కేంద్రంలో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ప్రారంబించారు. కనీస మద్దతు ధర క్వింటాల్ కు 2400/- ఉందని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, మండల నాయకులు హరీష్ రెడ్డి, రాజేశ్వర్, నర్సయ్య, సాగర్, అశోక్, గంగా దాస్, రమేష్ రెడ్డి, అమృత్, శ్రీనివాస్, రాజు, సోన్నపేట గంగారెడ్డి, రాము, సుంకరి ముత్యం, పోషెట్టి, సంతోష్, ప్రవీణ్, తో పాటు మండల నాయకులు కార్యకర్తలు, రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సోన్లో మొక్కజొన్నల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న బిజెఎల్పి నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి,

## సరైన పోషణతో ఆరోగ్య వంతమైన సమాజాన్ని నిర్మించాలి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి. పిలుపు....





పోషణ ఆరోగ్య కార్యక్రమంలో పాల్గొన్న బిజెఎల్పి నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా అక్టోబర్ 16 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్, అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సరైన పోషణ తో ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని అన్నారు. సరైన పోషక ఆహారం అందించడం, దాని అవగాహన కల్పించడం లో అంగన్వాడీ సిబ్బంది పాత్ర ముఖ్యమైనదని పేర్కొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన పోషకాహార సంబంధిత పదార్థాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ అధికారులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## 'మెటా ఫండ్' పేరుతో ఆన్లైన్ కాయిన్ మోసంబీ కింగ్‌పిన్ అరెస్ట్

### సుమారు రూ. 25 నుండి 30 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టి మోసపోయిన బాధితులు







కరీంనగర్: అమృత్ తెలంగాణ అక్టోబర్ 16 ఆన్లైన్లో 'మెటా ఫండ్' అనే నకిలీ కాయిన్ యాప్‌ను సృష్టించి, అధిక లాభాల ఆశ చూపి ప్రజల నుండి సుమారు రూ. 25 కోట్ల నుండి 30 కోట్ల వరకు పెట్టుబడులు వసూలు చేసి మోసం చేసిన కేసులో ప్రధాన నిందితుడు వరాల లోకేశ్వర్‌రావు (32 సం., మల్కాజ్‌గిరి, హైదరాబాద్ నివాసి)ను కరీంనగర్ పోలీసులు నిన్న రాత్రి అరెస్ట్ చేశారు. సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ల తయారీలో నైపుణ్యం కలిగిన లోకేశ్వర్‌రావు, కరీంనగర్‌కు చెందిన తులసి ప్రకాష్ (56 సం.), బూర శ్రీధర్ (54 సం.), దాసరి రాజు (39 సం.), దాసరి రమేష్ (50 సం.), కట్ల సతీష్ (49 సం.) లతో కలిసి ఈ మోసానికి ప్రణాళిక రచించారు.

మోసం వివరాలు:

లోకేశ్వర్‌రావు నకిలీ 'మెటా ఫండ్' ఆన్‌లైన్ యాప్‌ను, కాయిన్లను సృష్టించారు.

రూ. 90,000 పెట్టుబడికి 1,000 కాయిన్లు ఇస్తామని, నెల రోజుల్లో మూడు రెట్లు లాభంతో అమ్ముకోవచ్చని ప్రజలను నమ్మించారు.

బాధితులను నమ్మించడానికి రిసార్ట్‌లు, గోవా, విదేశీ ట్రిప్‌లకు తీసుకెళ్లి ప్రలోభాలకు గురిచేశారు.

బాధితుల నుండి డబ్బును నగదు రూపంలో తీసుకుని, కేవలం ఆన్‌లైన్‌లో నకిలీ ఐడీలు, కాయిన్లను కేటాయించారు. డబ్బు విత్‌డ్రా చేయలేని విధంగా యాప్‌ను రూపొందించారు.

చివరికి యాప్‌ను ఆన్‌లైన్ నుండి తొలగించి ప్రజలను మోసం చేశారు.

దర్యాప్తు, అరెస్ట్‌లు:

కరీంనగర్ రూరల్ మరియు కరీంనగర్-II టౌన్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ప్రాథమిక దర్యాప్తులో తులసి ప్రకాష్, బూర శ్రీధర్, దాసరి రాజు, దాసరి రమేష్, కట్ల సతీష్‌లను గతంలోనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు.ల దర్యాప్తులో భాగంగా ప్రధాన నిందితుడు వరాల లోకేశ్వర్‌రావును నిన్న రాత్రి ఎల్.యం.డి. అలుగునూరు వద్ద అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుండి బాధితుల డబ్బుతో కొనుగోలు చేసిన ఆస్తుల పత్రాలు, 30 తులాల బంగారం, మొబైల్ ఫోన్లు, ట్యాబ్‌లు, అలాగే ప్రధాన నిందితుడి వద్ద నుండి ఒక బి.ఎం.డబ్ల్యూ. కారు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకుని ఛేదించిన పోలీస్ సిబ్బందిని కరీంనగర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అభినందించారు.

ప్రజలకు విజ్ఞప్తి:

ఆన్‌లైన్ ద్వారా అధిక లాభాలు వస్తాయని చెప్పి పెట్టుబడులు పెట్టమని ఎవరైనా చెబితే జాగ్రత్త వహించాలని, తప్పుదోవ పట్టించే యాప్‌లు లేదా అనుమానాస్పద పెట్టుబడి పథకాలలో డబ్బు పెట్టి మోసపోవద్దని కమిషనర్ ఆఫ్ పోలీస్, కరీంనగర్ జిల్లా పోలీస్ తెలియజేశారు. మోసాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే Dial-100 / 1930 (సైబర్ హెల్ప్‌లైన్) కు సమాచారమివ్వగలరు కమిషనర్ ఆఫ్ పోలీస్, కరీంనగర్ జిల్లా పోలీస్.

# నిర్మల్ పోలీస్.. మీ పోలీస్..

## అక్టోబర్ 21 నుండి పోలీస్ అమరవీరుల దినం (పోలీస్ ఫ్లాగ్ డే) కార్యక్రమాలు ప్రారంభం

## పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా తెలుగు,ఇంగ్లీష్,ఉర్దూ భాషలలో విద్యార్థులకు ఆన్లైన్ లో వ్యాసరచన పోటీల నిర్వహణ

## జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : పోలీసు అమరవీరుల దినం (పోలీస్ ఫ్లాగ్ డే) ను పురస్కరించుకొని జిల్లా పరిధిలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఐపీఎస్ ఈ రోజు ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా పరిధిలో పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినం "పోలీస్ ఫ్లాగ్ డే " సందర్భంగా కార్యక్రమాలను అక్టోబర్ 21వ తేది నుండి అక్టోబర్ 31వ తేది వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని,ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో పత్రిక సోదరులు , ప్రజలు, విద్యార్థులు పాల్గొని విజయ వంతం చెయ్యాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

ఇట్టి కార్యక్రమాలలో భాగంగా...

అక్టోబరు 21 నుండి 25వ తేది వరకు ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి అందులో పోలీసు విధులు, పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాంకేతిక వినియోగం, షి టీం, భరోసా, సైబర్ సెక్యూరిటీ, ఆంటీ నార్కోటిక్ డ్రగ్, డాగ్ స్క్వాడ్ విభాగాల విధులు, ప్రజల రక్షణ లో పోలీసుల సేవలు, పోలీసులు చేసిన ప్రతిభ, త్యాగాలు మొదలగునవి విషయాలను ప్రజలకు, విద్యార్థులకు తెలియజేయడం జరుగుతుంది.

వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగుతుంది. వ్యాసరచన పోటీలు మూడు భాషల్లో అనగా తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో అభ్యర్థులు పాల్గొనవచ్చును. రాసిన వ్యాసాన్ని ఆన్లైన్ లో https://forms.gle/jaWLdt2yhNrMpe3eA ఈ గూగుల్ ఫామ్ లో అప్లోడ్ చేయాలి.ల వ్యాసరచన అంశం (Essay Topic): Drugs Menace : Role of Police in Prevention and How Students Can Stay Away from Drugs"(డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు) అనే అంశాల మీద విద్యార్థులకు "ఆన్లైన్ నందు వ్యాసరచన పోటీలు నిర్వర్తించడం జరుగుతుంది ఆన్లైన్లో 24 అక్టోబర్ 2025 వరకు సమర్పించవచ్చును. ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు అభ్యర్థులను జిల్లా పోలీస్ కార్యాలయంలో బహుమతుల ప్రధానం చేసి, తదుపరి ఈ ముగ్గురు అభ్యర్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్రస్థాయిలో

కేటగిరి-2 :

ఎస్.ఐ స్థాయి అధికారి మరియు పై స్థాయి అధికారులకు "Strengthening of Ground Level Policing%" (క్షేత్ర స్థాయి లో పోలీసింగ్ను బలోపేతం చేయడం) వ్యాసరచన పోటీలు నిర్వహించబడతాయని తెలియజేశారు. ఈ వ్యాసరచన పోటీలను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలలో నిర్వహించాలని, 500 పదాలకు మించకుండా వ్యాసరచనలో పాల్గొని, ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి అవార్డుల ప్రధానం మరియు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత లభిస్తుందని తెలియజేశారు.

షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ పోటీలు :

విద్యార్థిని, విద్యార్థులకు, యువతకు, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు, వీడియో గ్రాఫర్లకు, పోలీసులు చేసిన సేవలకు సంబంధించిన ఫోటోలు లేదా రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాలలో పోలీసుల సేవ, ఇతర పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలపై మూడు నిమిషాలకు తగ్గించకుండా షార్ట్ వీడియోలను రూపొందించాలని, ప్రతిభ కనబరిచిన మొదటి మూడు ఫోటోలను, వీడియోలను జిల్లా స్థాయిలో ఎంపిక చేసి రాష్ట్రస్థాయికి ఎంపిక చేసి రాష్ట్ర పోటీల్లో పాల్గొనే విధంగా అర్హత లభిస్తుందని తెలియజేశారు. ఫోటోలు, వీడియోలు ఈనెల తేది: 24-10-2025 లోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఐటి కోర్ ఆఫీస్ లో అందించాలి. ఈ నెల 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు పబ్లిక్ స్థలాల్లో పోలీస్ అమరవీరుల బ్యానర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందనీ జిల్లా ఎస్పీ తెలిపారు.

ఈ నెల అక్టోబర్ 21న పోలీస్ ప్రధాన కార్యాలయంలోని అమరవీరుల స్థూపం వద్ద "పోలీస్ అమరవీరులను" స్మరిస్తూ ఉదయం 8:30 నిమిషాలకు పోలీస్ అధికారులు ఘనంగా నివాళులు అర్పించడం జరుగుతుందని తెలియజేశారు.

# పత్తి సోయా కొనుగోలు త్వరితగతిన చేపట్టాలి ఎమ్మెల్యే పాయల్ శంకర్



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ రైతులుపండించిన పత్తి, సోయా పంట కొనుగోళ్ళను సరిత గతిన ప్రారంభించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పత్తి కొనుగోళ్లపై బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ తదితరులతో కలిసి ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ గురించి పూర్తి స్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు రైతులు సైతం కపాస్ కిసాన్ యాప్ లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ యాప్ ద్వారా రైతులకు కొనుగోళ్లలో ఇబ్బందులను తొలగించడం జరుగుతుందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మార్కెట్ యార్డులో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు మద్దతు ధర లభించాలనే ఉద్దేశంతోనే సిసిఐతో త్వరలో కొనుగోలు ప్రారంభించడం జరుగుతుందన్నారు.

# బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కుభీర్ : అమృత్ తెలంగాణ: మండలంలోని నిగ్వ, హంపిలి సెరపెల్లి, కుప్టి గ్రామంలో ఇటీవల వివిధ కారణాల వల్ల మృతి చెందిన కుటుంబ సభ్యులకు గురువారం ముధోల్ మాజీ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్ రెడ్డి మరియు నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శించారు. మృతి కి గల కారణాలు అడిగి తెలుసుకొని వారికి ప్రగాఢ సానుభూతి తెల్పి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని బాధిత కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చెర్మన్ కళ్యాణ్, మాజీ జడ్పీటీసీ శంకర్ చవాన్ మాజీ సర్పంచ్ మీరా విజయ్ కుమార్, మహిపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చెర్మన్ డి రాములు,దత్తు, సాయబ్ రావు, ఆనంద్,దేవేందర్ సాయన్న, సుభాష్ గోపాల్ గ్రామస్తులు నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పౌష్టికఆహారం.పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం.

## ఐ సి డి యస్ సూపర్ వైజర్ ప్రతిభ.



మెట్ పల్లి అమృత్ తెలంగాణ అక్టోబర్ 16: మెట్ పల్లి పట్టణం లో ని కాశిబాగ్ అంగన్ వాడి సెంటర్ లో పోషణ్ మహా కార్యక్రమం ఐ సి డి యస్ సూపర్ వైజర్ ప్రతిభ ఆధ్వర్యం లొ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ మాట్లాడుతూ గర్భిణీ లు బాలింతలు. పిల్లలు పౌష్టికా ఆహారం తొ పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని కుటుంబ సభ్యులకు కూడా ఈ విషయాన్ని తెలిపి అందరూ ఆరోగ్యంగా ఉండాలని మనం రోజు తీసుకునే ఆహారం లొ ఉప్పు. చక్కెర. నూనె లు తక్కువ సంఖ్యలో వాడాలని విటమిన్స్ ప్రోటీన్స్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం వలన ఆరోగ్యం గా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ ప్రతిభ, అంగన్ వాడి టీచర్ అనురాధ. ఆయా స్వరూప, బాలింతలు, గర్భిణీ లు, పిల్లలు, పాల్గొన్నారు.

# చెక్ బౌన్స్ కేసులో గంటా రామ్మోహన్ కు 6 నెలల జైలుశిక్ష

మెట్ పల్లి అమృత్ తెలంగాణ అక్టోబర్ 16: చెక్ బౌన్స్ కేసులో మెట్ పల్లి పట్టణానికి చెందిన గంటా రామ్మోహన్ కు ఆరు నెలల జైలుశిక్ష విధిస్తూ మెట్ పల్లి జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ నారం అరుణ్ కుమార్ తీర్పు వెలువరించారు. ఆరు సంవత్సరాల సుదీర్ఘ విచారణ అనంతరం తీర్పు వెలువడటం గమనార్హం. ఫిర్యాదుదారు తరపు న్యాయవాది పసునూరి శ్రీనివాస్ ధనం ప్రకారం.. మెట్ పల్లి పట్టణానికి చెందిన గంటా రామ్మోహన్ తన స్నేహితుడు అయిన గుంటుక ప్రసాద్ దగ్గర 2019 లో నాలుగు లక్షల ఎనభై ఐదు వేల రూపాయలు అప్పుగా తీసుకున్నారు. సొమ్ముకు సంబంధించి ఫిర్యాదుదారు ప్రసాద్ కు గ్యారంటీగా ఎస్బిఐ చెక్కు నెంబర్ 295755 జారీ చేశారు. కాగా అట్టి చెక్కు తేది 03-04-2019 రోజున బ్యాంకులో డబ్బులు లేక బౌన్స్ కావడంతో బాధితుడు మెట్ పల్లి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తేది 27-05-2019 నాడు గుంటుక ప్రసాద్ రామ్మోహన్ పై ప్రయివేట్ ఫిర్యాదును దాఖలు చేయాగ,మెట్ పల్లి కోర్టు క్యాలండర్ కేసు నెంబర్ 143/ 2019 ద్వారా గంటా రామ్మోహన్ కు సమన్లు జారీ చేసింది. అనేక విచారణల అనంతరం గంటా రామ్మోహన్ పై నేరం రుజువు కావడంతో బాధితుడికి నెల రోజుల లోపు ఐదు లక్షల రూపాయలు చెల్లించాలని, లేనిచో 6 నెలల జైలు శిక్ష అనుభవించాలని బుధవారం న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

# మెట్ పల్లి మున్సిపాలిటీని ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్. రాజా గౌడ్.







మెట్ పల్లి అమృత్ తెలంగాణ అక్టోబర్ 16: అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజా గౌడ్ మొదటిసారిగా మెట్ పల్లి మున్సిపాలిటీని సందర్శించారు. అనంతరం అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అలాగే వార్డ్ ఆఫీసర్లతో కూడా సమీక్ష సమావేశం నిర్వహించి వార్డ్ ఆఫీసర్ ల యొక్కపనితీరును వారి విధులు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బిల్ కలెక్టర్స్ ఇంటి పన్ను వసూలు చేసి 100% లక్ష్యాన్ని పూర్తి చెయ్యాలని ఆదేశించారు. పట్టణంలోని 16వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఇట్టి సమావేశంలో మున్సిపల్ ప్రత్యేక అధికారి / అదనపు కలెక్టర్(L.Bs) బి. రాజా గౌడ్,మున్సిపల్ కమిషనర్ T. మోహన్, మేనేజర్ S. వెంకట లక్ష్మీ , Dy. E.E నాగేశ్వర్ రావు, TPO రాజేంద్ర ప్రసాద్, R.O మీర్జా అజ్మతుల్లా బెగ్, JAO రమేష్, I/c శానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్,TMC శివ ,వార్డ్ ఆఫీసర్స్, బిల్ కలెక్టర్లు ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇన్ చార్జి డీపీఆర్ఓగా విష్ణువర్ధన్ బాధ్యతలు



ఆదిలాబాద్ :అమృత్ తెలంగాణ: ఆదిలాబాద్ ఇన్చార్జి జిల్లా పౌర సంబంధాల అధికారి (డిపిఆర్ఓ)గా ఎల్చల విష్ణువర్ధన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ రాజార్షి షా ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, డిపిఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన విష్ణువర్ధన్కు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పౌర సంబంధాల విభాగం పనితీరు మరింత ప్రభావవంతంగా ఉండేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

# ట్రైబల్ స్పోర్ట్స్ గేమ్స్ లో ప్రతిభ కనబరిచిన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు




జన్నారం :అమృత్ తెలంగాణ: మంచిరాల జిల్లా స్థాయి ట్రైబల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల మైదానం, లక్షెట్టిపేట్ లో గురువారం నిర్వహించగా జన్నారం ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, నిర్వహించిన అన్ని ఆటల పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచారని, ప్రధానోపాధ్యాయులు ఎం శివరాం తెలిపారు. ఈ జిల్లాస్థాయి జిల్లా ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించి,కబడ్డీ సీనియర్స్ విభాగంలో జె. రాహుల్, మహేందర్ కెప్టెన్,వైస్ కెప్టెన్ గా, ఖో ఖో సీనియర్స్లో ఆర్.యువరాజ్,దుర్గా దాస్,ఎన్. విలాస్, ఎస్. గణేష్, జూనియర్ ఖోఖో విభాగంలో ఎస్ ఈశ్వర్, కే. రంజిత్, వాలీబాల్ జూనియర్స్ లో ఏం సంతోష్, అథ్లెటిక్స్ విభాగంలో మూడు కిలోమీటర్లు, 1.5 కిలోమీటర్ రన్నింగ్ లో ఆర్. యువరాజ్, టీ.చందులాల్, 800 మీటర్ల విభాగంలో ఆర్.దుర్గా దాస్, ఆర్ కిరణ్ 200 మీటర్స్ విభాగంలో, ఆర్. సాయికిరణ్ హై జంప్లో, లాంగ్ జంప్ లో ఆర్ కిరణ్, జూనియర్ అథ్లెటిక్స్లో ఏ. సంతోష్ 200 మీటర్స్మరియు 400 మీటర్స్ విభాగంలో, డిస్కస్త్రోలో జె. రాహుల్ వీరంతా జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరచి, ఏటూరునాగారంలో నిర్వహించే జోనల్ స్థాయి ట్రైబల్ స్పోర్ట్స్ మీట్ కు ఎంపికైనారన్నారు. జిల్లాలోని 16 గిరిజన ఆశ్రమ పాఠశాలలు పాల్గొన్న ఈ పోటీలలో జన్నారం గిరిజన ఆశ్రమ హై స్కూల్ విద్యార్థులు అన్ని ఆటలలో మంచి ప్రతిభ కనబరిచి ఓవారల్ ఛాంపియన్షిప్ సాధించినందుకు ప్రధానోపాధ్యాయులు ఎం శివరాజం మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను వారిని ఆ స్థాయికి తీసుకెళ్లిన పిడి ఆర్ గణేష్ ను అభినందించారు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com